గ్రీన్‌వుడ్ స్కూల్‌లో మాక్ పోలింగ్

విశ్వంభర, మహాదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోని గ్రీన్‌వుడ్ కాన్సెప్ట్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందు కు శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాలకు చెందిన 720 మంది విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్‌పీఎల్ పదవికి జరిగిన ఎన్నికల్లో 10వ తరగతి విద్యార్థి జి. అశ్వత్ తన సమీప ప్రత్యర్థి ఎ. రాహుల్‌పై కేవలం 2 ఓట్ల తేడాతో విజయం సాధించగా, ఏఎస్‌పీఎల్ పదవికి సీహెచ్. ఆమని 70 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజుకుమార్ విజేతలకు అభినందనలు తెలిపి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని, యువత సుపరిపాలన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భార్గవపురం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడిగా వరయోగుల మురళీధర్ స్వామి ఎన్నిక

విశ్వంభర , హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ భార్గవపురం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షునిగా వరయోగుల మురళీధర్ స్వామిని ఎన్నుకున్నట్లు విహెచ్పి జిల్లా సహకార్యదర్శి ఒగ్గోజు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మురళీధర్ స్వామి హుస్నాబాద్ భార్గవపురం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో వీహెచ్పీ అధ్యక్షులు ఎన్ను కున్న పదవి న్యాయం చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా గందె చంద్రమౌళి, కొండ్ర రమాదేవి కార్యదర్శిగా రాధారపు మహేందరు సహకార్యదర్శిగా కిషన్ చారి వంశీకృష్ణ, కోశాధికారిగా పరమేశ్వర్ సంఘటన కార్యదర్శిగా అభిలాష్ ఎన్నుకున్నారు.

వెలోరా యూనిసెక్స్ సెలూన్ ప్రారంభోత్సవం

విశ్వంభర, మీర్ పెట్ : మీర్‌పేట్ పరిధి నంది హిల్స్ మెయిన్ రోడ్, రోడ్ నెం. 21లో నూతనంగా ఏర్పాటు చేసిన వెలోరా యూనిసెక్స్ సెలూన్ ను ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వా హకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభమైన వెలోరా యూనిసెక్స్ సెలూన్ ద్వారా నంది హిల్స్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధునిక సౌందర్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఎండీ జంపుల బాల స్వామి (బాలు), జంపుల రాజేశ్వరి, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

వికారాబాద్ అభివృద్ధికి మరో ముందడుగు

విశ్వంభర, వికారాబాద్ : పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వికారాబాద్ మున్సిపల్ చైర్‌ప ర్సన్ గడ్డం అనన్య శనివారం వికారాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నూతన రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం సుమారు రూ.4 కోట్ల నిధులతో 26, 27, 30, 31, 33 వార్డుల్లో చేపట్టనున్న రోడ్ల పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. మొదట 26, 31, 33 వా ర్డులకు సంబంధించిన సుమారు రూ.1.5 కోట్ల విలువైన నూతన రోడ్ల పనులకు ఆర్ఎస్ఎస్ బిల్డింగ్ సమీపంలో చైర్‌పర్సన్ గడ్డం అనన్య శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్లు వేణు, దుర్గం మల్లికార్జున్ గౌడ్, అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం 30వ వార్డులో సుమారు రూ.1.3 కోట్ల నిధులతో చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులకు గరీబ్ నగర్‌లోని హనుమాన్ మందిరం సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ కాకి విజయలక్ష్మి-నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. చివరగా 27వ వార్డుకు సంబంధించిన సుమారు రూ.1.1 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్ల పనులకు గంగారంలోని సురేష్-రాంనగర్, అలీబాగ్‌లోని విశ్వభారతి కళాశాల వద్ద, మున్సిపల్ కార్యాలయం రెండో గేట్ సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ హీరేకర్ రాకేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పిం చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు

మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశ్వంభర, గుండాల : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ అండగా నిలిచింది. గంగాపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ యాకుబ్ అలీ, అనంతారం గ్రామంలో మృతి చెందిన మారబోయిన శ్రీకాంత్ కుటుంబా లను ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.5,016 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సురవరం సుధాకర్‌రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

విశ్వంభర, హిమాయత్ నగర్ : సమసమాజ స్థాపన కోసం కమ్యూనిస్టుల ఐక్యత అవసరమని సురవరం సు ధాకర్‌రెడ్డి బలంగా విశ్వసించారని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని డాక్టర్ బి.ఆర్.అంబే ద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదు హిమాయత్ నగర్ మఖ్దూం భవన్‌లో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సురవరం గొప్ప ఉద్యమకారుడు, రచయిత, రాజకీయ నాయకుడిగా ఉన్నప్పటికీ నిరాడంబరంగా జీవించారని ఘంటా చక్ర పాణి కొనియాడారు. ఆయన ఆశయాలు, అధ్యయన విధానం యువతకు మార్గదర్శకమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఆయన స్ఫూర్తితో మేధో ఉద్యమాన్ని విస్తరించాల్సిన అవసరం

ఉందన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి పార్టీ పట్ల చూపిన నిబద్ధత ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రజా సంఘాల నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యం ఇచ్చేవారని తెలిపారు. సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆయన ప్రత్యేకత అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం సమాజంలో ఇప్పటికీ బలంగా ఉందన్నారు. మేధావులు, విద్యావంతులు, అధ్యాపకు లు, విద్యార్థులను కలుపుకుని మేధో ఉద్యమాన్ని విస్త రించాలని పిలుపునిచ్చారు. సీపీఐ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలను గుర్తించి కార్యకర్తలను తీర్చి దిద్దడంలో సురవరం ప్రత్యేక నైపుణ్యం చూపారని అన్నారు. సురవరం సతీమణి డాక్టర్ బి.వి.విజయలక్ష్మి మాట్లాడుతూ కార్మికులు, అసంఘటిత రంగం హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్‌రెడ్డి రచనలు, వ్యాసా లతో రూపొందించిన 'ఉద్యమాక్షరం' పుస్తకాన్ని ఆవిష్క రించారు. ఆయనపై ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ రచించిన పాటను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, ఏఐ కేఎస్ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు.

సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు దూరం చేయొద్దు

జనార్ధన్ (పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ని ర్వహించిన మంత్రివర్గ సమావేశంలో పాలిటెక్నిక్ విద్యతో పాటు ITI, ATC కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూ నివర్సిటీలలో విలీనం చేస్తూ తెచ్చిన జీవో నంబర్ 97 తో పాలిటెక్నిక్ విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పాలిటె క్నిక్ విద్య రెండు ముక్కలు కానుంది. పాలిటె క్నిక్ తో పాటు ITI, ATC కాలేజీలు స్కిల్ యూనివర్సిటీ కిందకు, ఉద్యోగులంతా శక్తి శాఖ (Department of Skill Human Capital and Knowledge Training Initiatives) పరిధిలోకి వెళ్ళానున్నారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయానికి వ్యతి రేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా ర్థులు, ఉపాధ్యాయులు పోరుబాట పట్టారు. పాలిటెక్నిక్, ITI విద్యను సాంకేతిక విద్యా శాఖలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, పూర్వ విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ల ముట్టడి లాంటి కార్యక మాలు నిర్వహిస్తున్నారు.

పదవ తరగతి తరువాత ఉపాధి, ఉద్యోగం చేయాలనుకునే విద్యార్థులకు ఐటీఐ మరియు పాలిటెక్నిక్ విద్య ఒక సువర్ణ అవకాశం లాంటివి. ఐటీఐ విద్య ఒక ఒకే షనల్ కోర్సు. ఐటీఐ లో ప్రాక్టికల్ నాలెడ్జ్ పై 70% కంటే ఎక్కువ శ్రద్ధ పెడతారు. యంత్రాలను ఎలా ఆపరేట్ చేయాలి, రిపేర్ ఎలా చేయాలి అనే 'క్రాఫ్ట్స్‌మెన్' నై పుణ్యాలను నేర్పుతారు. పాలిటెక్నిక్ విద్య అనేది డిప్లమా కోర్స్. దీనిలో థియరీ (ఇంజ నీరింగ్ సిద్ధాంతాలు) తో పాటు ప్రాక్టికల్స్ సమానంగా నేర్పుతారు. ఒక ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వెనుక ఉన్న సాంకేతికతను అర్థం చేసుకోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. డిప్లమా విద్య పూర్తి చేసుకున్న వేలాది విద్యార్థులు నేడు కేవలం సాంకేతిక రంగానికే పరిమితం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగులుగా, ISRO, DRDO, BHEL, NFC, FCI లాంటి సం స్థల్లో సైంటిస్టులుగా, ఇంజనీర్లుగా పనిచే స్తూ దేశ అభివృద్ధిలో భాగం అవుతున్నారు. డిప్లమా తరువాత ఉన్నత చదువులు చదవా లనుకునే విద్యార్థులకు ఈసెట్ ఎంట్రన్స్

ద్వారా లాటరల్ విధానంతో ఇంజనీరింగ్ కోర్స్ లలో 2 వ సంవత్సరంలోకి నేరుగా ప్రవేశం లభిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 59 ప్రభుత్వ కళాశాలలు, 54 ప్రైవేట్ కళా శాలల్లో మొదటి, రెండవ, మూడవ సంవ త్సరాల్లో దాదాపుగా లక్ష మంది విద్యార్థులు చదువుతున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థుల్లో దాదాపుగా గ్రామీణ ప్రాంతానికి చెందిన SC, ST, బీసీ మైనార్టీ విద్యార్థులే అధికం. అందులో ఎక్కువ శాతం బాలికలే. ఇక స్కిల్ యూనివర్సిటీ విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యూ ఎడ్యు కేషన్ పాలసీ 2020 లో భాగంగానే రాష్ట్ర ప్ర భుత్వం హైదరాబాదులోని ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఈ యూనివర్సిటీ పబ్లిక్ అండ్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (PPP) మోడల్ లో నడుస్తుంది. యువతలో సాంకేతిక నైపు ణ్యాలను అభివృద్ధి చేసి ఉద్యోగాలు కల్పిం చాలనే లక్ష్యంతో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. 15 మందితో యూనివర్సిటీ బోర్డు ఏర్పాటు చేయగా, అందులో ఏడుగురు మల్టీనేషనల్ కంపెనీల యజమానులు ఉన్నారు. దీనికి చాన్సులర్ గా సీఎం రేవంత్ రెడ్డి, చైర్మన్ గా మహేంద్ర గ్రూప్ అధినేత ఆనంద్ మహేంద్ర ఉన్నారు. ఈ యూనివర్సిటీ కి నిధులు ప్రభుత్వం, కార్పొరేట్ నిధులతో పాటు బ్యాంకులు, కార్పొరేషన్ ద్వారా సమకూరనున్నాయి. దాతలు డబ్బులు ఇస్తే భవనాలు, గదులు, సెంటర్లు నిర్మించి వాటికీ దాతల పేర్లు పెట్టనున్నారు. ఫీజుల విషయానికొస్తే బయట కోర్సుల కంటే అధికంగా వున్నాయి. ప్రభుత్వప్రైవేటు భా గస్వామ్యంలో నడుస్తున్న యూనివర్సిటీ కనుక యూనివర్సిటీ వద్ద నిధులు లేకుంటే ఆ భారం విద్యార్థుల మీద పడనుంది. ఫీజులు చెల్లించి చదువుకోవాల్సిన పరిస్థితి వస్తే రానున్న రోజుల్లో వేలాది మంది విద్యా ర్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్య పట్ల వున్న నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుంది.

దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రభుత్వ పాలిటెక్ని క్ కాలేజీలను, కోట్ల విలువ చేసే కళాశాలల భూములతో సహా, పబ్లిక్‌ప్రైవేట్ పార్టన ర్‌షిప్ (PPP) మోడల్‌లో నడిచే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిలోకి నెట్టడం వెనుక కార్పొరేట్ ప్రయోజనాలు దాగున్నాయి. కార్పొరేట్ కంపెనీలకు అవ సరమైనట్టు సామాజిక భద్రత లేకుండా, తక్కువ జీతాలతో పనిచేసే కొద్దిమంది అసంఘటిత కార్మికుల తయారీ మాత్రమే ఈ స్కిల్ యూనివర్సిటీలో జరుగుతుంది. తద్వారా దేశ అభివృద్ధి వెనక్కి నెట్టబడు తుంది.

పాలిటెక్నిక్ విద్యార్థులకు పోరాటం కొత్తకా దు. ఈ దేశంలో జరిగిన అనేక సామాజిక, రాజకీయ పోరాటాల్లో పాలిటెక్నిక్ విద్యార్థు లు అగ్రభాగాన నడిచి పోరాటం చేశారు. మండల్ కమిషన్, కమండల్ గో బ్యాక్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. 1980 వ సంవత్సరంలో పాలిటెక్నిక్ వి ద్యార్థులు 100 రోజులు పాటు చారిత్రక సమ్మె చేసి వారి సమస్యలను పరిష్కారం చేసుకున్నారు. ఆ పూర్వ విద్యార్థుల పోరాట వారసత్వాన్ని ఇప్పటి విద్యార్థులు పునికి పుచ్చుకొని నేడు ఆందోళన చేస్తున్నారు. విద్యార్థుల పోరాటం ఉధృతం కాకముందే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా నిపుణులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలతో ప్రజాస్వా మ్యబద్ధంగా చర్చలు జరపాలి. SBTET ని యధావిధిగా కొనసాగించి, నిధులు పెంచి మరింతగా అభివృద్ధి చేయాలి. ప్రజల అవస రాలను తీర్చడానికి రాష్ట్రంలో ఉన్న వనరుల ను ఉపయోగించుకొని ప్రభుత్వ రంగంలోనే వేలాది చిన్న, కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేస్తే, వాటికి అవసరమైన నైపుణ్యాలను ఇప్పుడు ఉన్న ఐటీఐలూ, పాలిటెక్నిక్‌లలో నేర్పించే విధానం ఏర్పాటు చేస్తే తెలంగాణ లో భారీగా ఉద్యమ అవకాశాలతో పాటు ఉపాధి దొరికి నిరుద్యోగ నిర్మూలన కూడా జరుగుతుంది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.

దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకం తొలగింపు తీవ్ర ఉద్రిక్తత

విశ్వంభర, సరూర్ నగర్ : ఎన్టీఆర్ నగర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ శ్రీ సాయినాథ్ ఆలయం 2023 లో కాలనీవాసులు ఏడు మంది ట్రస్టు సభ్యులతో కలిసి కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అప్పటినుండి దాతల సహకారంతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని ఇప్పుడు కొంతమంది అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం అక్రమంగా దేవాలయంలో వచ్చి పూజారిపై దాడి చేసి దే వాలయంలో ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాయినాథ్ ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లె దయాకర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి లక్ష్మీ పద్మజ పేర్కొన్నారు. శనివారము ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీవాసులు, బిజెపి మహేష్టం నియోజక వర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, ఎల్బీనగర్ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్లతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అక్కడ స్థలం కబ్జర్వ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. దేవాల యానికి ఎటువంటి సంబంధం లేని వారితో కొత్త కమిటీ సృష్టించారని తెలిపారు. అక్ర మంగా దేవాలయంలోకి వచ్చి రాజకీయం

చేస్తూ శిలాఫలకం ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే ఎల్బీనగర్ డిసిపి చైతన్యపురి పోలీస్ స్టేష న్లో ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయ కులకి వత్తాసు పలుకుతున్నారని మండిప డ్డారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్ర తరం చేస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పవన్ కుమార్, బద్ధం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, నాయకులు పిట్ట ఉపేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, రాముల యాదవ్, శ్రీశైలం యాదవ్ ,ఆలయ కమిటీ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం తొలగింపు తీవ్ర ఉద్రిక్తత..

గ్రీన్ హిల్స్ కాలనీ శ్రీ సాయినాథ్ ఆలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన శిలాఫల కంను బిజెపి నాయకులు తొలగించారు. అక్కడే ఉన్న చైతన్యపురి పోలీసులు బిజెపి నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో బీజేపీ నాయకులు పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. బిజెపి నాయకులు అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫ లకం ధ్వంసం చేసి అక్కడి నుండి తొలగిం చారు.

మహ్మద్ ఇష్తియాక్ గుల్షానికి అత్యున్నత పురస్కారం

విశ్వంభర, సరూర్ నగర్ : హైదరాబా ద్‌లోని మైదాన్ ఎక్స్‌పో సెంటర్‌లో జరిగిన భారత్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026లో సరూర్ నగర్ లయోలా హైస్కూల్ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త మహ్మద్ ఇష్తియాక్ గుల్షానికి ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏ.పి. జె. అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ చైర్‌ప ర్సన్స్ అవార్డుతో సత్కరించారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ అవార్డులలో భాగంగా ప్రదానం చేసిన ఈ పురస్కారం యువ అభ్యాసకులను తీర్చిది ద్దడంలో, వారికి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను అందించడంలో ఆయన

చేసిన అంకితభావంతో కూడిన కృషిని, వినూత్న విధానాన్ని గుర్తించి అవార్డును ప్రధానం చేశారు. విద్యారంగానికి చెందిన విద్యావేత్తలు, పాఠశాల నాయకులు, ఇతర భాగస్వాములను ఒకచోట చేర్చే ఈ భారత్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026ను ఈకే ఉపదేశ్ మీడియా, టైమ్స్ ఫౌండేషన్ సంయుక్తం గా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గుర్తింపునకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ గౌరవాన్ని లోయోలా ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అంకితం చేశానన్నారు. వినూత్నమైన, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడానికి, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి దోహదపడటానికి ఈ పురస్కారం తనను మరింతగా ప్రేరేపిస్తుం దని ఆయన అన్నారు.

బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి

- సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

విశ్వంభర, వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బస్వాపు రం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని విడుదల చేసి, బునాదిగాని చెరువు, కాలువల ద్వారా ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని సీపీఎం వలిగొండ మండల కార్యద ర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కేర్పుపల్లి, మొగిలిపాక, తుర్కపల్లి గ్రామాల్లో ఈ నెల 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆయన సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని విడుదల చేస్తే భువనగిరి, వలిగొండ మండలాల తో పాటు ఆత్మకూరు, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు చెందిన పంట పొలాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వెంటనే నీటిని విడుదల చేసి బునాదిగాని కాలువ ద్వారా రైతాంగానికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగు చేసిన పంటలకు భూగర్భ జలాల కొరత కారణంగా తగినంత నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అనేక ప్రాంతాల్లో పంట పొలాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. రైతుల పరిస్థితి ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, స్థానిక భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి బస్వాపురం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి నుంచి హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వరకు నిర్వహించనున్న పాదయాత్ర, మహాధర్నాలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు మొగిలిపాక గోపాల్, దయ్యాల మల్లేశం, పలుసం స్వామి, జక్క రాఘవరెడ్డి, కందగట్ల సాయిరెడ్డి, సల్ల ఐలయ్య, తుమ్మల సంజీవరెడ్డి, లోడే మల్లేశం, తుమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండ సుస్మిత పటేల్ క్షమాపణ చెప్పాలి

గీసుకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాడి శివ

విశ్వంభర, హనుమకొండ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండ సుస్మిత పటేల్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పా లని గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ డిమాండ్ చేశారు. శనివారం గీసుకొండలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో సుస్మితకు సభ్యత్వమే లేదని, పార్టీకి సంబంధం లేని వ్యక్తులు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదన్నారు. సీఎం, స్థానిక ఎమ్మెల్యేపై నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పరకాల తమ దేనని చెబుతున్న వారు అక్కడి ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. సందర్భం లేని విషయాల్లో జోక్యం చేసుకుని మాట్లాడడం వల్ల మంత్రి కొండా సురేఖకే రా జకీయంగా నష్టం కలుగుతుందని అన్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పరకాల కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తెలిపారు. ఎనుమాముల డైరెక్టర్ రుద్ర ప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు నగరబోయిన సారంగం మాట్లాడుతూ సీఎం, ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టకు ప్రత్యేక బస్సు

**విశ్వంభర